
# మా ఇంటివాళ్ళు

శ్రీమతి కొమ్మూరి ఉషారాణి

శ్రీవి అన్నయ్యకు పెళ్ళయిన కొత్తరోజులు. మేము ఉన్న యిల్లు చిన్నదిగా వుందనీ కొత్తయింట్లోకి మారకపోతే వీలు లేదనీ అమ్మ పోరుపెట్టగా నాన్న యిళ్ళ కోసరము అన్వేషణ ప్రారంభించారు. వెతగ్గా వెతగ్గా కోడంబాకములో ఒకయిల్లు దొరికింది. ఇల్లు చూడటానికి నేనూ, అమ్మా, కాలేజీ చదువు కోసరము మాయింట్లో మకాం పెట్టిన పిన్ని కూతురు గిరిజా బయలుదేరాము. దూరాన్నుంచి చూడటానికి ఇల్లు చాలా అందంగా వుంది. పెద్దతోటా, మధ్యన నీలం బంగళా. క్రింది భాగం ఖాళీగా వుంది. పైన ఇంటివాళ్లున్నారు. అద్దె రూ 70 అయినా ఇల్లు విశాలంగా వుంది. ఇళ్లు దొరకని ఈ రోజుల్లో మద్రాసులో అంత మంచియిల్లు దొరికినందుకు అమ్మా, నేనూ మురిసిపోయాము.

ఇల్లు చూడటము పూర్తయిన తరువాత మేడమీదికి వెళ్ళాము. నల్లగా, లావుగా పొడుగ్గా, అరవకట్టుతో ఒకముతక చీర కట్టుకుని ఒకావిడ ఎదురొచ్చింది. అంత లావు శరీరానికి తగ్గట్టు చిన్న తలకాయ, సన్నని వాలుజడ, కళ్ళజోడు, ముక్కుబుడక ఆవిడని మరింత విచిత్రంగా చేశాయి. ఆవిడ్ని చూడగానే గిరిజ ఫక్కున నవ్వింది. నేను కనుసంజ్ఞ చేశాను నవ్వవద్దని. ఆవిడే ఇంటావిడనీ, ప్రక్కగదిలో గొంతు చించుకుని పాట నేర్చుకుంటున్న పదేళ్లపిల్ల ఆమె కూతురనీ అమ్మ చెప్పింది. అరవభాష మాకు అంత బాగా తెలియకపోయినా ఆవిడ చాలా కలివిడి మనిషియని మాకు తోచింది.

ఆవిడదగ్గర శెలవు తీసుకుని మేము బయట పడే టప్పటికి ఏడుగంట లయింది. గేటు దాటుతో ఎందుకో వెనక్కి తిరిగి చూశాను. పయిన బాల్కనీలో ఆవిడ పక్కన సన్నగా, పొడుగ్గా తెల్లగా ఒకాయన నిల్చుని మమ్మల్ని చూస్తున్నాడు.



పోలికా అతను ఆవిడ కొడుకని అనుకు న్నాను నేను. ఇంటికి వెళ్లిన ఆ తరువాత ఇల్లు ఆవిడ పేరవుందనీ, ఆ బక్క పల్చని ఆయన ఆవిడ మొగుడనీ చెప్తే ఆశ్చర్య పోయాను. ఆవిడ చాలా ఐశ్వర్యవంతు రాలుట. ఆవిడపేర మద్రాసులో ఇంకా మూడిళ్ళు ఉన్నాయట.




వారంరోజుల్లో మేము ఆ కొత్తయింట్లోకి మారాము. ఆ భార్యాభర్త లిద్దరూ మమ్మల్ని ఎంతో ఆదరముతో చూశారు. సాధారణముగా ఇల్లుగలవాళ్లు, చూపే అధికారగర్వాలు వాళ్ళల్లో మచ్చుకైనా కనుపించలేదు. దొడ్లో పూసిన పువ్వులూ! కూరలూ అన్నీ మాకే తెచ్చి యిచ్చేవారు. సందు దొరికినప్పుడల్లా మా ఇంటావిడ కిందికి వచ్చి మాతో కబుర్లు చెప్పేది.

ఎన్నో సదుపాయాలున్నా మంచినీళ్ళకి మటుకు దొడ్లో బావిదగ్గిరకి వెళ్ళవలసి వచ్చేది ఆయింట్లో. స్నానాల గదిగూడా కొంచెం తోటపక్కగానే వుంది. కొత్తగా మాఇంట్లో అడుగుపెట్టిన వదిన చాలా భయస్థురాలు. తను ఏమన్నా కావాలని అడగవలసి వచ్చినా, ఏమైనా చెప్పదలచుకున్నా చాలా సంకోచించేది. ఏ విషయమయినా మనసులో పెట్టుకునేదిగాని బయటకి చెప్పడానికి భయపడేది. గిరిజ అటువంటిది కాదు. మాతో చాలా చనువుగా వుండేది. ఎవరినన్నా విమర్శించడమన్నా, వంకలు పెట్టడమన్నా ఆమెకి బలేసరదా.

అవాళ పొద్దున్నే ముఖం కడుగుకుంటున్నాను. వదినెందుకో మంచినీళ్ళబిందె చంకన బెట్టుకుని దొడ్డివాకిలి దగ్గిర నిల్చుని వుంది. ఎంతోసేపు ఆమె కదలకుండా వుండడము చూసి "ఏం వదినా! నీళ్లు తేలేదూ? అలా సంకోచిస్తున్నావేం?" అన్నాను. అబ్బే! ఏంలేదు." అని లోపలికి వెళ్ళిపోయింది. గుమ్మంలోంచి తొంగిచూశాను. బావిదగ్గిర దొండపాదు బాగుచేస్తున్నారు ఇంటాయన. ఒక గంటయిన తరువాత మంచినీళ్లు నేనే తెద్దామని బావిదగ్గిరకి వెళ్ళాను. మామిడిచెట్టు దగ్గిర పారతీసుకుని ఏదో తవ్వుతున్నట్లు నిల్చుని ఉన్నాడు. పరాయివాళ్లినే సగ్గన్నా లేకుండా ఏగాదిగా చూశాడు నన్ను. వదిన ఎందుకు నీళ్లు తేలేదో అప్పుడు నాకర్థమయింది.

రోజూ మా స్నానాలవేళకి డాబామీదనో, తోటలోనో ఏదో పనున్నట్లు తిరుగుతూ వుండేవాడు ఆ పెదమనిషి. ఇహ ఆదివారం వస్తే యింటిచుట్టూ తిరిగేవాడు యేమైనా కిటికీల్లోంచి కొంచెము కనపడతామేమోనని. సాయంత్రము ఆఫీసునుంచి ఇంటికి వచ్చేటప్పుడు పొరపాటునన్నా నేను బంగాట అరుగుల మీద కూర్చుని




షావుకారు కొడుకుతో: "అదేమిట్రా పెద్దబ్బాయ్! బెల్లం డబ్బా మీద మిరప కాయలు అని రాశావ్?

కొడుకు: లేకపోతే చీమలు పట్టేస్తాయినాన్నా!"

వుంటే, మన్మళ్ళి చూసుకుంటూ వెళ్ళేవాడు. భార్య పక్కనున్నప్పుడు మటుకు తలకాయ దించుకుని వెళ్ళేవాడు ఆమహానుభావుడు. ఒకసారి గిరిజ స్నేహితులతో బయట టెన్నిసు ఆడుతోంటే, "వెరీగుడ్, వండర్‌ఫుల్" అంటున్నాడు పయిన బాల్కనీలోంచి.

మొదట్లో గంభీరముగా ఉన్నా మెల్లిగా నేనూ గిరిజా ఆయనసంగతి చెప్పుకుని నవ్వుకునే వాళ్లము. ఎంతో బ్రతిమాలగా వదినగూడా తనవంక అతను అలాగే చూస్తాడని చెప్పింది బెదురుతూ! మా ముగ్గురికీ ఇదొక తమాషా అయిపోయింది. మంచినీళ్ళకి వెళ్ళవలసినా, స్నానాలకి వెళ్ళవలసినా ఒకాళ్లం గుమ్మందగ్గిర నిల్చుని ఇంటాయన లేకుండా చూస్తుంటే మరొకళ్ళం వెళ్ళేవాళ్లము. అన్నిటికంటే బాధకరమయిన విషయం ఆయన్నిగురించి గట్టిగా మాట్లాడుకోటానికి మాకు అవకాశం ఉండేదికాదు. "ఊరుకోండే. ఆవిడ వింటే ఏమైనా అనుకుంటుంది. వాళ్లు ఇంటివాళ్లు, అట్టే మాట్లాడితే ఇంట్లోంచి వెళ్లమంటారు. మళ్ళీ మనకింత చక్కని ఇల్లు దొరకదు" అనేది అమ్మ. నవ్వులాటలకెప్పుడయినా గిరిజ అన్నయ్యతో ఆయన విషయం ఎత్తుతే "ఛీ! తప్పు, ఆయన పెద్ద మనిషి. పయిగా పెద్ద ఆఫీసరు. ప్రతివాళ్ళనీ అలా అనుమానించడము తప్పు. అందరు మగవాళ్ళు మీవంక చూస్తున్నారని ఎందుకు అపోహ పడాలి? మీరేమయినా అప్సరసలా? పయిగా వాళ్లు ఇంటి వాళ్లు" అని మందలించేవాడు.

ఒకసారి మాటల సందర్భములో వాళ్లాయనికి చిన్నపిల్లలంటే చాలా విసుగని చెప్పింది మా ఇంటావిడ. ఒకరోజు సాయంత్రము నేనూ గిరిజా చిట్టితమ్ముణ్ణి తీసుకుని ఆషికారునుంచి వస్తుంటే, ఆఫీసునుంచి తిరిగి వస్తున్న ఇంటాయన మాకు ఎదురు పడ్డాడు. దగ్గరికి వచ్చిన తరువాత తమ్ముడి బుగ్గగిల్లి, ముద్దుచేసి, చేతిలోని ఫయిలు కావాలా అని అడిగాడు అరవములో. పిల్లవాణ్ని ఆయన ముద్దు చేస్తున్నంత సేపూ మేమిద్దరము అలా నిలబడిపోవలసి వచ్చింది. "పిల్లలంటే ఇష్టంలేదని చెప్పింది కదే ఆవిడ, ఇవాళ మన తమ్ముడు ఎలా ముద్దువచ్చాడు?" అంది గిరిజ నవ్వుతూ.

రానురాను ఆయన సంగతి మాకు బాగా తెలిసింది. ఆవిడ్ని పాపం ఎక్కడికీ తీసుకు వెళ్ళేవాడు కాదు. ఆదివారం సాయంత్రమవగానే నీటుగా డ్రస్సు వేసుకుని బయటికి వెళ్ళి రాత్రి పదింటికి ఇంటికి వచ్చేవాడు. ఒకరోజు ఆవిడ సినిమాకి వెళ్తానని అడుగుతోంటే "అంగ ఎల్లాం పోవాదడీ, పారికి పసంగు ఇరుపాంగా." (అటువంటిచోట్లకి వెళ్ళకూడదే. అక్కడ పోకిరీపిల్లకాయలుంటారు) అని అరవములో జవాబు చెప్పటము మాకు వినిపించినది.

మాటల సందర్భములో ఆవిడ ఇరుగు పొరుగువారినిగురించి ఇట్లా అనేది "అదిగో ఆ పక్కింటివాళ్లు చూశారూ" ఉత్తస్వార్థపరులు ఒక మంచి చీరయినా కట్టుకోరు, వాళ్లతో మాట్లాడకపోతే కొంచెం వడియాలన్నా పెట్టకూడదా" అంటారు మా ఆయన. ఆ ఎదురురింటివాళ్లి మొగవాళ్లు ఆడవాళ్ళకేసి తెరగచూస్తారు. ఆ రోస్సుయింటికి అసలు వెళ్లవద్దంటారు మా ఆయన. "ఆ మూడో ఇంట్లోవున్న డాక్టరు పెళ్లాన్ని చావ బాదుతూవుంటాడు. పాపం ఆవిడ ఎలా కాపురము చేస్తోందో" అనేది.

పోనుపోను ఆవిడమీద మాకు జాలివేసేది. పాపం! ఒంటినిండా నగలు. కావలసినన్ని పట్టుచీరెలు. మొగుడు ఒక్కసారయినా ఆవిడతో నవ్వుముఖంతో మాట్లాడటము మేము చూడలేదు. ఎక్కడికయినా స్నేహితుల యిళ్ళకి వెళ్లవలసివస్తే భర్త ఆఫీసుకి వెళ్లినతరువాత మధ్యాహ్నం ఒంటిగంటకి బయలుదేరేది. సాయంత్రం ఆరుగంటలలోపు పక్కచూపులు చూసుకుంటూ ఇంటికి వచ్చేది. ఎప్పుడయినా ఆలస్యంగా ఇంటికి వస్తే "అవరు వందుటారా?" (ఆయన వచ్చారా) అని కిటికీలోంచి మన్మళ్ళడిగి, వగర్చుకుంటూ పైకి పరుగెత్తేది. అతనుండగా కిందికివచ్చి మాతో మాట్లాడేది కాదు. పాపం ఉన్నదానిలోనే సంతృప్తి. తన మొగుడే లోకంలోకంతా మంచివాడనీ, పూరి మొగవాళ్లందరూ వుత్త వెధవలనీ అనుకునేది. అందగాడైనా తన మొగుడు మంచి నడవడి గలవాడనీ, మద్రాసులో మొగవాళ్ళందరూ మరీ పోకిరీవెధవలనీ మాతో అనేది. పదేళ్ళవారి సంసార జీవితములో అతను ఆమెకి నేర్పిన పాఠం అదే.

ఒకసారి ఇంటివాళ్ళ విషయం మాట్లాడుతూ గిరిజ ఇలా అంది "వెధవ డబ్బు కోసరమని హిడింబిని పెళ్లి చేసుకున్నాడు. అందుకనే వూళ్ళో అందరి ఆడవాళ్ళనూ అలా చూడటము. ఇద్దరికీ సుఖములేదు. అయినా డబ్బుకోసరము ఆడవాళ్ళని పెళ్ళి చేసుకునే మొగవాళ్లుకూడా వుంటారా లోకంలో?" అంది అమాయకంగా. "ఏమో ఉన్నారేమో! మన పీనల్‌కోడ్ ఇటువంటి మొగవాళ్ళకి ఏదైనా శిక్ష విధిస్తే బాగుండిపోను" అన్నాను ఆలోచిస్తూ."

★


# మిత్రాంజనము

[రిజష్టర్డు]



నొప్పులకు బాధలకు కాల్పులకు దివ్యాంజనము


అన్ని మందుషాపులలోను దొరకును

ఏజంట్లు కావలయును

మిత్రఫార్మసీ [రిజష్టర్డు]

తెనాలి. M & S. M. Ry

# నారసింహ లేహ్యము




బంగారు చేర్చబడినది. మేహము, నిక్కాక, నిస్సత్తువ, శుక్ల నష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 3-4-0 పోస్టేజి 12 అ.

పి. సి. ఏ. & కంపెని. "ఆయుర్వేదసమాజం" పెరిదేపి - నెల్లూరు జిల్లా.